## క్లుప్తంగా

### డబ్ల్యూపీఎల్ టీజర్ విడుదల

**మొగల్రాజపురం (విజయవాడ తూర్పు):** మంగళగిరి క్రికెట్ స్టేడియంలో ఈ నెల 19 నుంచి ప్రారంభం కానున్న ఉమెన్ ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) టీజర్‌ను ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ మంగళవారం ఆమె చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా క్రికెట్ ప్రతిభను వెలికితీసేందుకు డబ్ల్యూపీఎల్ గొప్ప వేదిక అన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ ఆపరేషన్స్ కళ్యాణ్ కృష్ణ, ఏసీఏ సీఈవో జై కిషన్ ఆమెను కలిసి డబ్ల్యూపీఎల్ నిర్వహణ, టోర్నమెంట్ ప్రత్యేకతలు, మహిళా క్రికెటర్లకు కల్పిస్తున్న అవకాశాల గురించి వివరించారు.

### గాంధీ జయంతి రోజున నిరసన దీక్ష

**ఎయిర్‌పోర్ట్ నిర్వాసితుల పక్షాన ప్రజా సంఘాల పోరాటం**

**గన్నవరం:** విమానాశ్రయ నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించకపోతే అక్టోబర్ 2న ఆందోళనకు దిగుతామని ప్రజా సంఘాల నేతలు స్పష్టం చేశారు. స్థానిక చింతపల్లి పాపయ్య స్మారక భవనంలో మంగళవారం విమానాశ్రయ నిర్వాసితుల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. విమానాశ్రయ విస్తరణ కోసం దళితుల ఇళ్లు, స్థలాలు తీసుకున్న ప్రభుత్వం పునరావాస కాలనీలో హామీలు అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా 427 కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని చెప్పారు. భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవానికి వందల కోట్లు ఖర్చు పెట్టిన ప్రభుత్వం ఇక్కడి నిర్వాసితులకు రూ.30కోట్లు కేటాయించకపోవడం శోచనీయమన్నారు. ప్రజా సంఘాల నేతలు టీవీ లక్ష్మణస్వామి, ఎం. ఆంజనేయులు, కాట్రగడ్డ రామచంద్రబోస్, అబినాష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

**జి.కొండూరు:** ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొట్టుకోవడంతో ఇరువురికి తీవ్ర గాయాలైన ఘటన జి.కొండూరు మండలంలోని గుర్రాజుపాలెం క్రాస్‌రోడ్డు సమీపంలో కృష్ణా వాటర్ సంపు వద్ద మంగళవారం రాత్రి జరిగింది. వివరాలలోకి వెళ్తే.. జి.కొండూరు మండల పరిధి కందులపాడు గ్రామానికి చెందిన సతీష్ మంగళవారం రాత్రి మైలవరం నుంచి జి. కొండూరు వైపు తన ద్విచక్ర వాహనంపై వస్తున్నాడు. అదే సమయంలో మైలవరం మండల పరిధి చంద్రగూడెం గ్రామానికి చెందిన శీలం వెంకట్రావు జి.కొండూరు వైపు నుంచి మైలవరం వైపు తన ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో గుర్రాజుపాలెం క్రాస్‌రోడ్డుకు సమీపంలోని కృష్ణా వాటర్ సంపు వద్దకు రాగానే రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో గాయపడిన సతీష్, వెంకట్రావును స్థానికులు 108 అంబులెన్స్‌లో మైలవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. తీవ్రంగా గాయపడిన సతీష్ సంఘటనా స్థలంలోనే అపస్మారక స్థితిలోకి వెళ్లగా శీలం వెంకట్రావుకు కూడా బలమైన గాయాలైనట్లు తెలిసింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జి. కొండూరు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఎయిడెడ్‌కు సర్దు‘పోటు’!

- ఉమ్మడి జిల్లాలో 44 మంది మిగులు ఉన్నారంటూ నోటీసులు
- 16న బందరు డీఈవో కార్యాలయానికి రావాలని పిలుపు
- యాజమాన్యాలకు సమాచారం లేకుండానే ఉత్తర్వులు?
- పారదర్శకంగా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాల డిమాండ్

**ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల్లో టెన్షన్**



**పటమట(విజయవాడతూర్పు):** ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఎయిడెడ్ పాఠశాలల సిబ్బంది సర్దుబాటు వ్యవహారం పలు ప్రశ్నలను లేవనెత్తుతోందని ఉపాధ్యాయులు, ఎయిడెడ్ యాజమాన్యాలు విమర్శిస్తున్నాయి. ఒక పాఠశాలను మూసివేస్తే అక్కడి సిబ్బందిని ఎక్కడ సర్దుబాటు చేయాలి? విద్యార్థులు లేని పాఠశాలకు పోస్టులు ఏ ప్రాతిపదికన మంజూరు చేయాలి? మిగులు సిబ్బందిని గుర్తించే విధానం ఏమిటి? సంబంధిత యాజమాన్యాలకు ముందుగా సమాచారం ఇవ్వాల్సిన అవసరం లేదా? వంటి అనేక ప్రశ్నలను ఉపాధ్యాయులు సంధిస్తున్నారు.

**ఏం జరిగిందంటే..**

ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఎయిడెడ్ పాఠశాలలకు చెందిన మొత్తం 44 మందిని మిగులుగా విద్యాశాఖ గుర్తించింది. వీరందరినీ 16వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు కృష్ణా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో జరిగే కౌన్సెలింగ్‌కు హాజరు కావాలంటూ మూడు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేశారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా ఏ జిల్లాలోనూ లేనటువంటి ప్రక్రియ ఇప్పుడు ఇక్కడ ఎందుకు ప్రారంభించారో అర్థం కావటంలేదంటూ ఉపాధ్యాయ సంఘ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

**నిర్ణయం ఎలా?**

జిల్లాలో శారదా విద్యాలయం మూసివేసి సుమారు ఆరు నెలలు గడిచినప్పటికీ.. అక్కడ పనిచేసిన ఎనిమిది మంది ఉద్యోగులు నగరపాలక సంస్థ పాఠశాలల్లో డెప్యూటేషన్‌పై కొనసాగుతున్నట్లు సమాచారం. ఇప్పటికీ వారి జీతాలు మాతృసంస్థ నుంచే చెల్లుబాటు జరుగుతున్నట్లుగా తెలుస్తోంది. ఎయిడెడ్ పాఠశాలల సిబ్బందిని ఎయిడెడ్ పాఠశాలల్లోనే సర్దుబాటు చేయాల్సిన పరిస్థితి ఉంటే.. ఈ ఎనిమిది మందిని మునిసిపల్ పాఠశాలలకు పంపడానికి అనుసరించిన విధానం ఏమిటి? ఎవరి అనుమతితో ఈ నిర్ణయం తీసుకున్నారు? అన్నది తేలాల్సి ఉందని నేతలు ప్రశ్నిస్తున్నారు.

**విద్యార్థులు లేరు.. పోస్టులు వచ్చాయి!**

నగర పాతబస్తీలో ఓ పాఠశాలకు ఈ ఏడాది కొత్తగా ఎనిమిది పోస్టులు మంజూరు చేశారు. అయితే విద్యార్థుల సంఖ్యే లేని ఆ పాఠశాలకు ఇన్ని పోస్టులు ఎందుకు అవసరమయ్యాయని ప్రశ్నిస్తున్నారు. పోస్టులు మంజూరు చేసే ముందు వాస్తవ విద్యార్థుల సంఖ్యను పరిశీలించకపోవటం ఏమిటంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పుడు అదే ఎనిమిది పోస్టుల్లో నాలుగింటిని మరో పాఠశాలకు తరలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న సమాచారంతో అనుమానాలు మరింత బలపడుతున్నాయి.

**ప్రతిపాదనలపై అనుమానాలు..**

అసలు పోస్టుల మంజూరుకు సంబంధించిన ప్రతిపాదనలు ఎవరు పంపారు? ఏ నివేదిక ఆధారంగా ఆమోదించారో చెప్పాలంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను ఎవరు ధ్రువీకరించారు? అనే అంశాలపై సమగ్ర విచారణ అవసరమని పలువురు కోరుతున్నారు.

**మిగులు పేరుతో టార్గెట్?**

వివిధ ఎయిడెడ్ పాఠశాలల్లో మిగులుగా ఉన్న సిబ్బందిని బుధవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే ఇప్పటికే మూసివేసిన పాఠశాలకు చెందిన ఎనిమిది మంది ఉద్యోగులు మునిసిపల్ పాఠశాలల్లో కొనసాగుతుండగా.. ఇతర ఎయిడెడ్ పాఠశాలల్లోని సిబ్బందిని మాత్రమే సర్దుబాటు చేయడంలో ఆంతర్యమేమిటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అందరికీ ఒకే నిబంధనా ఉండాలి కదా అని పలువురు ఉపాధ్యాయులు వ్యాఖ్యానిస్తున్నారు.

**పారదర్శకంగా కొనసాగాలి.**

ఎయిడెడ్ విద్యాసంస్థల్లో మిగులు సిబ్బందిని తరలించాలంటే నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా వ్యవహరించాలని పలువురు ఉపాధ్యాయులు చెబుతున్నారు. పారదర్శకంగా ఏమి చేసినా ఫర్వాలేదని, కానీ అనేక అనుమానాలకు తావిచ్చే విధంగా చర్యలు చేపడితే విద్యావ్యవస్థపై ప్రభావం చూపుతుందంటూ వారు వ్యాఖ్యానిస్తున్నారు.

**సమాచారం ఇవ్వలేదు..**

ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యాలకు సమాచారం ఇవ్వకుండా, ఆయా పాఠశాలల్లో వాస్తవంగా మిగులు పోస్టులు ఉన్నాయా లేదా అన్నది నిర్ధారించకుండానే నేరుగా ఉత్తర్వులు జారీ చేయడం పట్ల పలు యాజమాన్యాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య, భవిష్యత్ ప్రవేశాలు, బోధనా అవసరాలు, సిబ్బంది నిష్పత్తి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా కేవలం కాగితాలపై ఉన్న లెక్కల ఆధారంగా సిబ్బందిని తరలిస్తే విద్యా వ్యవస్థపై ప్రభావం పడే అవకాశం ఉందని ఎయిడెడ్ విద్యాసంస్థల నేతలు చెబుతున్నారు.

పోస్టుల మంజూరు, సిబ్బంది సర్దుబాటు, డెప్యూటేషన్ల వంటి అంశాల్లో ఆర్థిక ప్రయోజనాలు చోటు చేసుకున్నాయన్న ఆరోపణలు సైతం కొన్ని వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. దీంతో ఈ ప్రక్రియపై రాష్ట్రస్థాయి అధికారులు పరిశీలించాల్సిందేనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

**నిబంధనల ప్రకారమే చర్యలు..**



ఎయిడెడ్ పాఠశాలల రద్దు, విద్యార్థులు లేని విద్యాసంస్థల నుంచి సిబ్బందిని మిగులుగా గుర్తించి వేరే పాఠశాలలకు పంపించేందుకు చర్యలు చేపట్టాం. రద్దయిన విద్యాసంస్థల సిబ్బంది వ్యవహారంలో ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం సిబ్బంది వివరాలను విద్యాశాఖకు పంపించాం. తదుపరి నిర్ణయాలు ఉన్నతాధికారుల ఆదేశానుసారం తీసుకుంటాం. అలాగే ఎయిడెడ్ యాజమాన్యాలకు మిగులు సిబ్బంది ఉత్తర్వులు పంపించాం. వారి నుంచే ఉపాధ్యాయులకు చేరుతాయి.

– యూవీ సుబ్బారావు, డీఈవో, కృష్ణాజిల్లా

## ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకుందాం

**పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్**



ప్రమాణ స్వీకారం చేస్తున్న పీడీఎస్‌యూ ఎన్టీఆర్ జిల్లా నూతన కమిటీ సభ్యులు

**మొగల్రాజపురం(విజయవాడ తూర్పు):** ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు విద్యార్థులంతా ఐక్యంగా ఉద్యమించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్ కుమార్ చెప్పారు. స్థానిక సున్నపు బట్టీల సెంటర్ సమీపంలోని రామనరసయ్య భవన్‌లో పీడీఎస్‌యూ ఎన్టీఆర్ జిల్లా మహాసభల ముగింపు కార్యక్రమం సోమవారం జరిగింది. వినోద్ కుమార్ హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రభుత్వ విద్యారంగం విధ్వంసం అవుతోందన్నారు. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో అమలు చేస్తున్న విధానాలు విద్యారంగాన్ని తీవ్రంగా నష్ట పరుస్తున్నారని చెప్పారు.

## రూ.10వేల కోట్లతో ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి

**ఏపీ కౌలు రైతుల సంఘం డిమాండ్**

**కృష్ణలంక(విజయవాడతూర్పు):** రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన తీవ్ర కరువు దృష్ట్యా కౌలు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే రూ.10వేల కోట్లతో ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి అమలు చేయాలని ఏపీ కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బి.బలరామ్, ఎం.హరిబాబు డిమాండ్ చేశారు. గవర్నర్‌పేటలోని ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వర్షపాతం లోటు 15శాతం ఉంటే, ఏపీలో ఏకంగా 47 శాతం లోటు నమోదైందని, అంటే కరువు ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలోని 655 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, 80 శాతం ఖరీఫ్ సాగు నిలిచిపోయిందని పేర్కొన్నారు. సాగైన కొద్దిపాటి పంటలు కూడా నీరులేక ఎండిపోతున్నాయని వాపోయారు. అప్రకటిత విద్యుత్ కోతలు కూడా రైతాంగాన్ని తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయన్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ, కృష్ణా, గోదావరి,పెన్నా డెల్టా ప్రాంతాల్లో ముందస్తు కౌలు, దేవదాయ భూముల కౌలు చెల్లించిన రైతులు తీవ్రంగా నష్టపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**తహసీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు..**

కరువు మండలాల ప్రకటన చేసి సహాయ చర్యలు తక్షణం చేపట్టాలని, నష్టపోయిన ప్రతి ఎకరానికి రూ.25వేలు పరిహారం చెల్లించాలని, కౌలు రైతుల పాత రుణాలను మాఫీ చేసి రబీకి వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలని, రబీ సాగుకు ఉచిత విత్తనాలు, 75శాతం రాయితీపై ఎరువులు, పురుగు మందులు అందజేయాలని డిమాండ్ చేశారు. కరువు మండలాల ప్రకటన, ప్రభుత్వ సహాయం కోరుతూ ఈ నెల 21, 22, 23 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా మండల తహసీల్దార్ కార్యాలయాల వద్ద నిర్వహించే ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కౌలు రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి పి.రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## మండపం విషయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

**అనుమంచిపల్లి(జగ్గయ్యపేట):** వినాయక మండపం విషయంలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా నలుగురికి స్వల్ప గాయాలైన ఘటన సోమవారం రాత్రి గ్రామంలో జరిగింది. వివరాలలోకి వెళ్తే.. వినాయక చవితి పండుగ సందర్భంగా వడ్డెర కాలనీకి చెందిన పలువురు కాలనీ సమీపంలోని శివాలయంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఎస్సీ కాలనీలో కాలనీ వాసులు కూడా విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో రాత్రి తొమ్మిది గంటల సమయంలో ఎస్సీ కాలనీ వాసులు కొందరు వడ్డెర కాలనీలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్దకు వెళ్లారు. అక్కడ చిన్న పిల్లల మధ్య ఘర్షణ జరగటంతో ఎస్సీ కాలనీకి చెందిన వారిని అక్కడి నుంచి పంపించారు.

**రాడ్లతో దాడి..**

రాత్రి 11 గంటల సమయంలో ఎస్సీ కాలనీకి చెందిన వేల్పుల జయమేష్, కోటేష్, పెద్దపొంగు వీరబాబు, గద్దా గోపి, పులి హర్ష, పెద్దపొంగు వెంకట్రావ్, తాళ్లూరి వెంకటేష్, ఆరెకంటి ప్రసన్నకుమార్, గద్దా శ్రీనుతోపాటు కొంత మంది కర్రలు, ఇనుప రాడ్లతో వడ్డెర కాలనీకి చెందిన గుంజా శ్రీనివాస్, వల్లెపు వాసు, నవీన్, వేణు, గుంజా గోపి, పొడుగు శేషులపై విచక్షణా రహితంగా దాడి చేశారు. గుంజా శ్రీనివాస్, గోపీలకు తలకు తీవ్ర గాయాలు కాగా మిగిలిన వారికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను ప్రభుత్వాస్పత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం గుంజా శ్రీనివాస్ పరిస్థితి విషమించటంతో విజయవాడలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చిల్లకల్లు పోలీసులు మంగళవారం పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. ఇరువర్గాలపై పోలీసులు కేసులు నమోదు చేశారు.

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫసి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ – 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ షాహెన్నా హుస్సేన్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 99891 79786, వాహనము తనిఖీ కొరకు : 96401 64119

**ఇ-వేలం ద్వారా వాహనములు అమ్మకం (హైపోథికేషన్)**

ఈ దిగువ ఉదహరించిన ఋణగ్రహీత వాహనముల కొనుగోలు కొరకు ఋణసౌకర్యము వినియోగించుకున్నారు. ఋణగ్రహీత ఋణము యొక్క వాయిదాలు చెల్లించుటలో విఫలమైనారు. కావున బ్యాంకు వారిచే సదరు వాహనములు జప్తు చేయబడి ఆన్‌లైన్ వేలం ద్వారా వేలం వేయుటకు ఈ దిగువ తేదీన నిర్ణయించటమైనది.

యూనిట్/ఋణగ్రహీత పేరు : మెసర్స్ Aryahi Infra, మేనేజింగ్ పార్టనర్: శ్రీ సజ్జా నితిన్ చక్రవర్తి, తండ్రి: సురేష్, డోర్ నెం.11-568, కంచికచర్ల, ఎన్టీఆర్ జిల్లా-521180. పార్టనర్: శ్రీమతి చుక్కపల్లి శ్రావణి, భర్త: నితిన్ చక్రవర్తి, డోర్ నెం.11-568, కంచికచర్ల, ఎన్టీఆర్ జిల్లా-521180. వేరొక చిరునామా: శ్రీ సజ్జా నితిన్ చక్రవర్తి, తండ్రి: సురేష్, ఫ్లాట్ నెం.4, శర్మ అపార్ట్‌మెంట్స్, మెథడిస్ట్ కాలనీ, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ-500016. 2) శ్రీమతి చుక్కపల్లి శ్రావణి, భర్త: నితిన్ చక్రవర్తి, ఫ్లాట్ నెం.4, శర్మ అపార్ట్‌మెంట్స్, మెథడిస్ట్ కాలనీ, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ-500016.

| వ.సం. | రిజిస్ట్రేషన్ నెం. | కంపెనీ / ఫ్యూయల్ / కలర్ | మోడల్ | రిజర్వు ధర | ధరావత్తు |
|---|---|---|---|---|---|
| 1 | AP 39 VB 5099 | TATA PRIMA2830. TK BSIV SR 16BX-HEAVY LOAD TIPPER, COLOUR - SPEED BLUE; | 2023 | Rs.25,00,000/- | Rs. 2,50,000/- |
| 2 | AP 39 VB 6099 | TATA PRIMA2830. TK BSIV SR 16BX -HEAVY LOAD TIPPER COLOUR - SPEED BLUE; | 2023 | Rs.25,00,000/- | Rs. 2,50,000/- |
| 3 | AP 39 VB 7099 | TATA PRIMA2830. TK BSIV SR 16BX - HEAVY LOAD TIPPER COLOUR - SPEED BLUE; | 2023 | Rs.25,00,000/- | Rs. 2,50,000/- |

వాహనములు తనిఖీ చేయు ప్రదేశం: వెంకట్ స్టాక్ యార్డు, ప్రసాదంపాడు, విజయవాడ

ఇ-వేలం తేదీ మరియు సమయం : 05-10-2026 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ల వరకు వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేదీ మరియు సమయం : 05-10-2026 సా॥ 04.00 గం॥లకు

బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.10,000/-లతో గుణింపులో హెచ్చించవలెను.

నియమ నిబంధనలు : 1) వాహనములను "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అను పద్ధతిలో వేలం వేయబడును. 2) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనములు అమ్మబడవు. 3) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధరలో కనీసం (10+15) 25% తక్షణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్మును 15 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 4) విజేత బిడ్డరు పేరుపై వాహనములు బదిలీ చేయుటకు సంబంధించి సంబంధిత అన్ని ఖర్చులు విజేత బిడ్డరు మాత్రమే భరించవలెను. తేది: 16-09-2026 నుండి తేదీ: 04-10-2026 వరకు బ్యాంకు పనివేళల యందు వాహనములు తనిఖీ చేసుకొనవచ్చును. 5) ట్యాక్స్ నిబంధనల ప్రకారం జీఎస్‌టి & టిసిఎస్ & ఇతర ఛార్జీలు వర్తిస్తాయి. 6) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 7) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance యొక్క వెబ్‌పోర్టల్:https://baanknet.com/eauction-psb/bidder-registration, టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 8291220220ను సంప్రదించండి.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.

తేది : 15-09-2026, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, SBI, SARB, విజయవాడ

## పలు ప్రత్యేక రైళ్లు పొడిగింపు

**రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ):** రానున్న దసరా, దీపావళి, ఛత్ పండుగలతో పాటు చలికాలంలో పెరగనున్న అదనపు ప్రయాణికుల రద్దీని నివారించేందుకు ఇప్పటికే నడుస్తున్న పలు ప్రత్యేక రైళ్లను పొడిగించి నడపనున్నట్లు విజయవాడ రైల్వే పీఆర్ఓ నుస్రత్ మండ్రుప్కర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

పొడిగించిన రైళ్ల వివరాలు..

- విశాఖపట్నం-ఎస్ఎంవీటీ బెంగళూరు (08581) అక్టోబర్ 2 నుంచి నవంబర్ 27 వరకు ప్రతి శుక్రవారం, ఎస్ఎంవీటీ బెంగళూరు-విశాఖపట్నం (08582) అక్టోబర్ 3 నుంచి నవంబర్ 28 వరకు ప్రతి శనివారం, షాలీమార్-చర్లపల్లి (08045) అక్టోబర్ 2 నుంచి నవంబర్ 27 వరకు ప్రతి శుక్రవారం, చర్లపల్లి-షాలీమార్ (08046) అక్టోబర్ 3 నుంచి నవంబర్ 28 వరకు ప్రతి శనివారం, సికింద్రాబాద్ – నహర్లగన్ (07046) అక్టోబర్ 2 నుంచి 30 వరకు ప్రతి శుక్రవారం, నహర్లగన్-సికింద్రాబాద్ (07047) అక్టోబర్ 5 నుంచి నవంబర్ 2 వరకు ప్రతి సోమవారం నడవనున్నాయి.
- హైదరాబాద్-కొల్లం (07193) అక్టోబర్ 3 నుంచి నవంబర్ 28 వరకు ప్రతి శనివారం, కొల్లం–హైదరాబాద్ (07194) అక్టోబర్ 5 నుంచి నవంబర్ 30 వరకు ప్రతి సోమవారం, సికింద్రాబాద్-శ్రీకాకుళం రోడ్డు (07425) అక్టోబర్ 4 నుంచి నవంబర్ 29 వరకు ప్రతి ఆదివారం, శ్రీకాకుళం రోడ్డు-సికింద్రాబాద్ (07426) అక్టోబర్ 5 నుంచి నవంబర్ 30 వరకు ప్రతి సోమవారం, చర్లపల్లి-తిరువణ్ణమలై (07001) అక్టోబర్ 1 నుంచి నవంబర్ 26 వరకు ప్రతి గురువారం, తిరువణ్ణమలై-చర్లపల్లి (07002) అక్టోబర్ 2 నుంచి నవంబర్ 27 వరకు ప్రతి శుక్రవారం కొనసాగనున్నాయి.
- జాల్నా-తిరుపతి (07814) అక్టోబర్ 1 నుంచి నవంబర్ 26 వరకు ప్రతి గురువారం, తిరుపతి-జాల్నా (07815) అక్టోబర్ 2 నుంచి నవంబర్ 27 వరకు ప్రతి శుక్రవారం, నాందేడ్-తిరుచానూర్ (07603) అక్టోబర్ 6 నుంచి నవంబర్ 24 వరకు ప్రతి మంగళవారం, తిరుచానూర్-నాందేడ్ (07604) అక్టోబర్ 7 నుంచి నవంబర్ 25 వరకు ప్రతి బుధవారం నడవన్నాయి.

## బస్సులో గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



**గన్నవరం:** ట్రావెల్స్ బస్సులో అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు గన్నవరం సబ్ డివిజన్ డీఎస్పీ కె. ధర్మేంద్ర తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుడిని అరెస్ట్ చూపించారు. పల్నాడు జిల్లా కారంపూడి గ్రామానికి చెందిన కుంచపు సురేష్ అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం మేరకు ఈ నెల 12వ తేదీ రాత్రి ఈగల్ టీమ్, గన్నవరం పోలీసులు తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ సోదాల్లో ట్రావెల్స్ బస్సులో ప్రయాణిస్తున్న సురేష్‌ను అదుపులోకి తీసుకుని 15 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సదరు గంజాయిని ఒడిశాకు చెందిన వెంకట్ అనే వ్యక్తి ద్వారా కేజీ రూ. 5వేలు చొప్పున సురేష్ కొనుగోలు చేసి అక్రమంగా తరలిస్తున్నట్లు వివరించారు. సురేష్‌పై గతంలో విశాఖపట్నంలో రెండు గంజాయి కేసులు ఉన్నట్లు తెలిపారు. కంచరపాలెం పీఎస్‌లో నమోదైన కేసులో అరెస్టయిన సురేష్ గత జూన్‌లో షరతులతో కూడిన బెయిల్‌పై విశాఖపట్నం సెంట్రల్ జైలు నుంచి విడుదలైనట్లు చెప్పారు. ఇప్పటి వరకు గన్నవరం పీఎస్ పరిధిలో గంజాయి 140 కేజీల, గన్నవరం సబ్ డివిజన్ పరిధిలో 632 కేజీలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సీఐ బీవీ శివప్రసాద్, ఎస్ఐ శ్రీధర్ పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహాలు లభ్యం

**జి.కొండూరు:** మండలంలోని కవులూరు గ్రామ శివారు బుడమేరు డైవర్షన్ కెనాల్‌లో సోమవారం ఉదయం గుర్తు తెలియని మృతదేహం(సుమారు 55ఏళ్ల) ఉన్నట్లు గుర్తించిన స్థానిక రైతు డయల్ 100కి ఫోన్ చేసి చెప్పారు. జి.కొండూరు ఎస్ఐ సతీష్‌కుమార్ తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించి సదరు మృతదేహాన్ని వెలికి తీయించారు. పంచనామా, ఇంక్వెస్ట్ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మైలవరం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పట్టిసీమ నీటి ప్రవాహంలో మృతదేహం కొట్టుకొచ్చినట్లు పోలీసులు భావిస్తున్నారు. లభ్యమైన మృతదేహం పురుషుడిది అని తలపై కొంతభాగం బట్టతల ఉండి, నలుపు, నీలం రంగు టీ షర్ట్, కాఫీ రంగు లోదుస్తులు ధరించినట్లు పోలీసులు తెలిపారు.

**గుణదలలో..**

**గుణదల(విజయవాడ తూర్పు):** గుణదల మేరీమాత పుణ్యక్షేత్రం వద్ద గుర్తు తెలియని వృద్ధుడు మంగళవారం మృతి చెందాడు. మాచవరం ఎస్ఐ యోగేష్ తెలిపిన వివరాల ప్రకారం, పుణ్యక్షేత్ర ప్రధానాలయం గేటు వద్ద ఓ వృద్ధుడు అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. ఇది గమనించిన భక్తులు 108కు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది ఆ వృద్ధుడిని పరీక్షించగా అతడు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో మాచవరం పోలీసులు వివరాలు సేకరించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. కాగా వృద్ధుడి వయసు 70 ఏళ్లు ఉంటుందని, ఇతని ఆచూకీ తెలిసిన వారు తమకు తెలియజేయాలని కోరారు.

## అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

**తిరువూరు:** స్థానిక ఫ్యాక్టరీ సెంటర్లో ఒక యువకుడు మంగళవారం అప్పుల బాధ తాళలేక బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కార్ల అమ్మకాలు, కొనుగోళ్లు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న షేక్ రియాజ్(32) కొద్దికాలంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని రియాజ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు వివాహితుడు కాగా, భార్య, ఒక కుమారుడు ఉన్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## విద్యుత్ షాక్‌తో విద్యార్థి మృతి

**గంపలగూడెం:** విద్యుదాఘాతంతో విద్యార్థి మృతి చెందాడు. గంపలగూడెం పోలీసులు తెలిపిన వివరాలు.. గొల్లపూడిలో మెరిగల అరవింద్(21) బీటెక్ సెకండియర్ చదువుతున్నాడు. ఈనెల 13వ తేదీ సాయంత్రం 6 గంటలకు తన ఇంటికి సంబంధించిన మోటార్ వైరు తెగిపోయింది. దానిని సరిచేసేందుకు ప్రయత్నించాడు. దీంతో ఒక్కసారిగా విద్యుత్ షాక్ గురై తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు తిరువూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి అరవింద్ అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ఈ విషయమై మృతుని బాబాయి మెరిగల కోటేశ్వరరావు స్థానిక పోలీస్ స్టేషన్‌లో 14వ తేదీన ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రిమాండ్ పొడిగింపు

**విజయవాడలీగల్:** అక్రమ మద్యం కేసులో ఏ9 నిందితుడు తుకేకుల ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డి రిమాండ్ మంగళవారం ముగిసింది. దీంతో గుంటూరు జైలు నుంచి పోలీసులు వర్చువల్‌గా ఏసీబీ న్యాయస్థానంలో హాజరుపరిచారు. విచారణ జరిపిన న్యాయమూర్తి ఎల్.తేజోవతి ఈనెల 29వ తేదీ వరకు రిమాండ్ విధించారు.

## డాబాపై నుంచి పడి మహిళ మృతి



బాణావత్ వాలి (ఫైల్)

**కిలేశపురం(ఇబ్రహీంపట్నం):** ఉతికిన బట్టలు ఆరేసేందుకు రెండస్తుల డాబాపైకి ఎక్కిన మహిళ ప్రమాదవశాత్తూ కింద పడి మృతి చెందిన ఘటన మండలంలోని కిలేశపురంలో సోమవారం జరిగింది. సేకరించిన వివరాల మేరకు.. గ్రామంలోని ఎస్టీ ఏరియాకు చెందిన బాణావత్ వాలి(60) బట్టలు ఉతికి ఆరేసేందుకు తన రెండస్తుల డాబాపైకి ఎక్కింది. బట్టలు ఆరేసే తాడు లూజుగా ఉండటంతో గట్టిగా బిగించేందుకు ఇంటికి ఉన్న పిట్టగోడపైకి ఎక్కింది. తాడును గట్టిగా లాగుతున్న క్రమంలో తాడుతెగి పట్టుతప్పి 30అడుగుల కిందకు పడిపోయింది. పడిన సమయంలో ప్రమాదాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు హుటాహుటిన తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. పోలీసులు పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**సాక్షి క్లాసిఫైడ్స్**

**Education**

- శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940 [B-779870]
- 10th & ఇంటర్ ఫెయిల్ అయ్యారా! అక్టోబర్‌లో ఎగ్జామ్‌లో పాస్ అవ్వండి ఆంధ్రా, నాగార్జున యూనివర్సిటీల ద్వారా Degree, PG, MBA, MCA, భవ్య అకాడమీ, (Since: 2001). ✆ 99486 65678 [B-65]

**Real Estate**

HOUSE FOR SALE

- విజయవాడ కంకిపాడు-పునాదిపాడు శ్రీసిటీ లెజెండ్ ప్రక్కన తూర్పు ఫేస్, 168 చ.గ. లలో ఇండిపెండెంట్ బిల్డింగ్స్ గృహప్రవేశనము నకు సిద్ధంగా కలవు. ✆ 96188 96669, 94417 15911 [B-1320723]

PLOT FOR SALE

- హైవే ఫేస్ కమర్షియల్ ప్లాట్స్ అమ్మకం తాడేపల్లి / కొలనుకొండ సర్వీస్ రోడ్ ఫేస్ 920 చ॥గ॥ కియా షోరూం ప్రక్కన / ఇస్కాన్ టెంపుల్ ఎదురు CRDA బిల్డింగ్ పర్మిషన్ కలవు. ✆ 99662 28370 [B-307]

**Services**

BUSINESS OFFER

- ITR/Salary Slip లేకుండా 48 గంటల్లో హోమ్ లోన్ పొందడం కష్టం కాదు. Home First మీకు సహాయం చేయడానికి, సలహాలకికాల్‌చేయండి: ✆ 7406393937 [HA-611]

GOLD FINANCE

- బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్). ✆ 81422 92071 [B-310]

**Wanted**

- విజయవాడ సిటీలో పనిచేయుటకు లేడీస్/ జంట్స్ సె॥ గార్డ్స్ కావలెను. వ:25 – 35 yrs, చదువు :ఇంటర్, జీతం:17–18 వేలు.9440229592, 92464 00592 [B-338]
- Wanted Female Experienced School Incharge, Sports Teacher, Primary Subjects & Experienced Evening Study Hour Teachers and Computer Receptionist. Cont: Payakapuram, Vijayawada. ✆ 9100910026, 8309122705 [B-1321904]
- ఇండియన్ పెస్ట్ కంట్రోల్ కంపెనీ నందు పనిచేయుటకు వర్కర్లు కావలెను. పురుషులకు మాత్రమే. BRTS Road, విజయవాడ.✆ 99665 44312. [B-336]
- విజయవాడలో Eeco & Omni అంబులెన్స్‌లు నడుపుటకు అనుభవం గల డ్రైవర్లు కావలెను. సంప్రదించండి. ✆ 9297 108 108 [B-803442]
- వర్కర్స్ కావలెను.రిసార్ట్ లో మరియు వ్యవసాయం పనులు చేయుటకు రూమ్ ఇవ్వబడును. వరంగల్.. తెలంగాణ ఫోన్ 9440170440. [SCA26014017]
- VJA లో సె॥గార్డ్స్, అపార్ట్‌మెంట్స్, గోడౌన్స్, షాపింగ్‌మాల్స్, కాలేజీలో రిసెప్షనిస్ట్ M/F, Q: 10th పైన వ: 45 Exp. వారు సంప్ర ✆ 99513 87899 [G-484]

**గమనిక**

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ — సాక్షి దినపత్రికలో ప్రకటనలకై మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి
కృష్ణాజిల్లా : 99122 20347; ఎన్టీఆర్ జిల్లా : 79955 54534
మచిలీపట్నం, పెడన 9912220543; అవనిగడ్డ 7995566983; గుడివాడ 7995092115; పామర్రు 9010577706; కైకలూరు 9951602985; నందిగామ 7995092114; జగ్గయ్యపేట 9912220547; మైలవరం, ఇబ్రహీంపట్నం 9010223734; తిరువూరు 9951020399; నూజివీడు 9912220544
ఎన్టీఆర్ జిల్లా + కృష్ణాజిల్లా రూ. 600/ రూ. 125/ + 5% GST